# ఆంధ్రభూమి



## హైదరాబాద్

మంగళవారం 23 జూలై 2013 హైదరాబాద్ 12 పేజీలు


## బొమ్మలాటల కథావస్తువుగా డాక్యుమెంటరీ

ముషీరాబాద్, జూలై 22: భారతదేశంలోని అతి పురాతనమైన జానపద కళ (పప్పెట్రీషో) బొమ్మలాట కనుమరుగవుతున్న నేపథ్యంలో ఈ ఆధునిక సమాజంలో ప్రజలకు చేరువ చేయడానికి విదేశీ వనిత విక్కీహార్ట్ (ఇంగ్లాండ్) వినూత్న రీతిలో డాక్యుమెంటరీ రూపొందిస్తున్నట్లు తెలిపారు. సోమవారం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, 'మ్యాజిక్ ఇన్ అవర్ హ్యాండ్స్' శీర్షికన బొమ్మలాటను తెరకెక్కిస్తున్న తాను దేశంలో రకరకాల పప్పెట్రీషోలను కథావస్తువుగా తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే 'మాస్టర్ ఆఫ్ పప్పెట్స్' పేరుతో సాంప్రదాయబద్ధంగా వస్తున్న మయన్మార్ (బర్మా) బొమ్మలాటను డాక్యుమెంటరీగా రూపొందించినట్లు తెలిపారు. ఈ బొమ్మలాట డాక్యుమెంటరీకి 2012లో అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్టివల్ అవార్డు లభించిందన్నారు. మహిళలు, పిల్లల్లో సామాజిక అవగాహన అర్థవంతంగా కల్పిస్తుండటం డాక్యుమెంటరీకి ఊపిరిగా నిలిచిందని తెలిపారు. బొమ్మలాటలో నిగూఢమైన సందేశం వుంటుందని పేర్కొన్నారు. వివిధ అంశాలను జోడిస్తూ గంట నిడివితో సంవత్సరానికల్లా డాక్యుమెంటరీ పూర్తి చేస్తామని తెలిపారు. స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషనల్ పప్పెట్రీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అధ్యక్షురాలు పద్మినీ రంగరాజన్ మాట్లాడుతూ, కనుమరుగవుతున్న పప్పెట్రీని వెలుగులోకి తీసుకురావటానికి తమ సంస్థ కృషి చేస్తుందని, దీనికి విక్కీహార్ట్‌కు చేయూత నిస్తున్నట్లు తెలిపారు.

**Andhra Bhoomi-Hyderabad**
**23-7-2013 Page no 12**
**Mushirabad July 22**

**'Boomalattala Kathavastuga Documentary-Documentary on Puppetry'**

Indigenous folk art form of India- Bommalatta-Puppetry is disappearing from the main stream'. In order to make it realize to the Indian Population and the world, Ms Vicky Hart Foreigner Lady from England said her documentary film is all about this art form. During the press meet at NSS Hyderaguda, she said her film 'Magic In Our Hands' on Puppetry is going to be premiered shortly in which she has focused on different issues and styles of Puppetry. By now she has already made a documentary film called 'Master of puppets' that talks about traditional Puppet art of Myanmar (Burma). Her film received International Film Award in 2012. The documentary is about the spirit of Women who are able to bring the awareness among children on social issues. She said 'Puppetry is a powerful tool which incorporates teaching of values and messages'. Her present film of one hour duration which is going to be completed by end of this year incorporates the application of puppetry in addressing various issues of modern days. Sphoorthi Theatre for Educational Puppetry, Art and Craft-Director Padmini Rangarajan said that her theatre is working towards the revival of Puppet art and also extending aid to Vicky hart for her film.